అధినేతకు నీరా 'జనం'



రోడ్‌షోకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న కేసీఆర్ చిత్రంలోటీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్ చిరుమల్ల రాకేశ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాఘవ యాదవ్, విద్యార్థి నేత మేకల విద్యాసాగర్ తదితరులు

- తరలివచ్చిన గులాబీ దళం
- అడుగడునా అపూర్వ స్వాగతం
- మంగళ హారతులతో మహిళల బ్రహ్మరథం

జగిత్యాల/జగిత్యాల టౌన్/ జగిత్యాల రూరల్/రాయికల్ మే 5: జగిత్యాలలో రోడ్‌షోలో పాల్గొనేందుకు వచ్చిన బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కు గులాబీ శ్రేణులు, ప్రజలు నిరాజనం పలికారు. అడుగడుగునా అపూర్వ స్వాగతం పలికారు. అభిమాన నేతను చూసేందుకు ఉత్సాహంగా కదిలారు. ఒగ్గుడోలు కళాకారులు నృత్యాలతో హోరెత్తించారు. గంగపుత్రులు చేపల వలలను ప్రదర్శిస్తూ కేసీఆర్ బస్సు వెంట నడిచారు. మహిళలు మంగళహారతులతో స్వాగతించారు. రోడ్‌షోలో జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్‌కుమార్, డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, నిజామాబాద్, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థులు బాజిరెడ్డి గోవర్ధన్, కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత, రాజ్యసభ సభ్యులు కే.ఆర్ సురేశ్‌రెడ్డి, కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకుడు కర్నె ప్రభాకర్, జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు మంగళ హారతులతో స్వాగతం పలుకుతన్న మహిళలు

డాబాలపై ఎక్కి కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న యువకులు

కేసీఆర్ ప్రసంగిస్తుండగా సీఎం..సీఎం అంటూ నినాదాలు చేస్తున్న యువకులు

మల్యాల: టీ తాగిన తర్వాత హోటల్ నుంచి బయటకు వస్తున్న కేసీఆర్

బస్సులో నుంచి అభిమానులకు అభివాదం చేస్తున్న కేసీఆర్

కేసీఆర్ రోడ్‌షో సైడ్ లైట్స్

జగిత్యాల/జగిత్యాల టౌన్/ జగిత్యాల రూరల్/రాయికల్ మే 5:

- జిల్లా కేంద్రంలోనీ కొత్త బస్టాండ్ వద్ద కేసీఆర్‌కు నిజామాబాద్, పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు బాజిరెడ్డి గోవర్ధన్, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, సంజయ్, ఎమ్మెల్సీ రమణ, జడ్పీ చైర్మన్ దావా వసంత, పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, తుల ఉమ, చల్మెడ లక్ష్మీనరసింహరావు కార్యకర్తలు అభిమానులు స్వాగతం పలికారు.
- కొత్త బస్టాండ్ నుంచి ర్యాలీగా గంగపుత్రులు, మహిళలు గంగపుత్రులు కేసీర్ బస్సు ముందు చేపలు పట్టే జాలర్లతో స్వాగతం పలికారు.
- అలాగే ఒగ్గు డోలు కళాకారులు డప్పు చప్పుళ్ళతో బస్సు ముందు నృత్యాలు చేస్తూ స్వాగతించారు.
- కేసీఆర్ బస్సు ముందు నాయకులు, కార్యకర్తల సంబురాలు చేస్తూ బస్సును ముందుకు పోనివ్వలేదు. అక్కడే బస్సు ఆపి నాయకులు బస్సు మీదకు ఎక్కారు.
- పాత బస్టాండ్‌లో కేసీఆర్ బస్ మీదకు ప్రసంగించేందుకు రాగా సీఎం సీఎం అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు.
- రైతు బంధు, వరి పంటకు బోనస్ ఇచ్చిందా ప్రభుత్వం అని కేసీఆర్ అనగా ఇవ్వలేదు అంటూ, కార్యకర్తలు బిగ్గరగా ప్రతిస్పందించారు.
- కాంగ్రెస్ హామీలు ఏమీ అమలు కాలేవంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు.
- పాత బస్టాండ్ వద్ద కళాకారులు తెలంగాణ జానపదలు పాడుతూ, నృత్యాలు చేశారు. వీటిని ప్రజలు తిలకించారు.
- ప్రసంగం పూర్తయిన తర్వాత కే సీఆర్ ను చూసేందుకు, ఫొటోలు దిగేందుకు యువకులు, యువతులు సెల్‌ఫోన్‌లలో వీడియోలు తీస్తూ సందడి చేశారు.
- బస్సు తిరిగి వెళ్తుండగా పలువురు కార్యకర్తలు జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ అనుసరించారు. కేసీఆర్ కూడా నవ్వుతూ అభివాదం చేశారు.

చాయ్ తాగుతూ ఓట్ల ముచ్చట

హోటల్‌లో చాయ్ తాగుతున్న బాజిరెడ్డి

కోరుట్ల రూరల్, మే 3 : నిజామాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కేసీఆర్ రోడ్‌షోకు వెళ్తూ ఆదివారం మోహన్‌రావుపేటలోని ఓ హోటల్‌లో చాయ్ తాగారు. అక్కడే గ్రామస్తులు, పార్టీ శ్రేణులతో ముచ్చటించారు. సమస్యలపై ఆరాతీసి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ నేతలు దుంపట రమేశ్, మల్లేశ్‌యాదవ్ ఉన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్లు చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల, మే 5 : జిల్లా కేంద్రంలోని పావని కంటి దవాఖాన, ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ, పరిసర ప్రాంతాలకు చెందిన నిరుపేదలు 12 మందికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశారు. ఆదివారం ఉదయం కంటి రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఇక్కడ డా విజయ్, నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

సారంగాపూర్, మే4: బీర్‌పూర్ మండలంలోని మంగెళ పరిధిలోని గొండుగూ డెంకు చెందిన కొమురం సోము (58) అనే రైతు వడదెబ్బ తగిలి మృతి చెందాడు. ఆదివారం బీఆర్ఎస్ నేతలు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, మాజీ ఎంపీపీ కొల్ముల రమణ, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు నల్లమైపాల్‌రెడ్డి శ్రీనివాస్ రావు, గాజర్ల రాంచంద్రంగౌడ్ ఉన్నారు.

కదంతొక్కుతూ కదిలిన గులాబీ దండు

- కేసీఆర్ రోడ్‌షోకు తరలివెళ్లిన శ్రేణులు

కోరుట్ల రూరల్: వెంకటాపూర్ నుంచి నుంచి రోడ్‌షోకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

మెట్‌పల్లి,మే5:జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం రాత్రి తలపెట్టిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్‌షోకు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలతో పాటు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మెట్‌పల్లి, కోరుట్ల మండలాల్లోని గ్రామాల నుంచి బస్సులు, ఇతరాత్ర వాహనాల్లో బయల్దేరివెళ్లారు.

కోరుట్ల, మే 5: తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ రోడ్‌షోకు కోరుట్ల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం తరలి వెళ్లారు. సుమారు 50 వాహనాల్లో ఐదు వేలకుపైగా కార్యకర్తలు, నాయకులు మీటింగ్‌కు వెళ్లారు.

కోరుట్ల రూరల్, మే 3: జగిత్యాలలో కేసీఆర్ నిర్వహించిన రోడ్ షోకు కోరుట్ల మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో ఆదివారం తరలివెళ్లారు. వీరిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, ఆర్బీఎస్ మాజీ అధ్యక్షుడు చీటి వెంకట్రావ్ ఉన్నారు.

మేడిపల్లి, మే 5: జగిత్యాలో నిర్వహించిన కేసీఆర్ రోడ్‌షోకు ఆదివారం మేడిపల్లి, భీమారం మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. వెళ్లినవారిలో జడ్పీ ఉపాధ్యక్షుడు వోటద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దోనకంటి ఉమాదేవి తదితరులు ఉన్నారు.

సారంగాపూర్, మే 5: ఆదివారం రాత్రి జగిత్యాలలో నిర్వహించిన కేసీఆర్ రోడ్‌షోకు సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో తరలివెళ్లారు. వెళ్లినవారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుర్రాల రాజేందర్‌రెడ్డి, నారపాక రమేశ్, వైస్ఎంపీపీ సొల్లు సురేందర్, కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు తదితరులు ఉన్నారు.

కొడిమ్యాల, మే 5: మండలంలోని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు కేసీఆర్ రోడ్డు షోకు తరలివెళ్లారు. బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్ ఆధ్వర్యంలో 3500 మంది వాహనాల్లో బయల్దేరారు.

పూడూర్‌లో కేసీఆర్‌ను చూసి కేరింతలు

కొడిమ్యాల, మే 5: కరీంనగర్ నుంచి జగిత్యాలకు వెళ్తున్న కేసీఆర్ ను చూసిన ప్రజలు ఆదివారం సాయంత్రం పూడూర్ బస్టాండ్‌లో కేరింతలు కొట్టారు. జై తెలంగాణ నినాదాలతో హోరెత్తించారు. కేసీఆర్ వారికి అభివాదం చేస్తూ ముందుకుసాగారు.

మేడిపల్లి: రోడ్‌షోకు వెళ్లేముందు నినాదాలు చేస్తున్న నాయకులు

సారంగాపూర్: ధర్మానాయక్ తండా నుంచి ..

బతికపల్లిలో మాట్లాడుతున్న పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

కాంగ్రెస్, బీజేపీని నమ్మద్దు

- గెలిపిస్తే అభివృద్ధి చేస్తా
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్
- ఎల్లాపూర్, బతికపల్లిలో ఎన్నికల ప్రచారం

పెగడపల్లి , మే 5: మోసపూరిత హామీలతో మీ ముందుకు వస్తున్న కాంగ్రెస్, బీజేపీ లను నమ్మవద్దని పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ప్రజలకు సూచించారు. ఆదివారం మండలంలోని ఎల్లాపూర్, బతికపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. పదేండ్లు కేంద్రంలో అధికారంలో వెలగబెట్టిన బీజేపీ తెలంగాణకు చేసిందేమీలేదని దుయ్యబట్టారు. 15 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎంతో సేవ చేశానని, ఎంపీగా గెలిపిస్తే అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నేత వోరుగంటి రమణారావు, ఎంపీపీ శోభా సురేందర్‌రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు లోక మల్లారెడ్డి, కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు మల్లేశం, గంగాధర్‌గౌడ్, షకీల్, తిరుపతి, వెంకటేశం, మనోహర్, గంగాధర్, రాజశేఖర్‌గౌడ్, లక్ష్మణ్, రవీందర్, రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

కొప్పలను గెలిపించాలని..

ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న కొప్పల నందిని, నాయకులు

పెగడపల్లి, మే 5: మండలంలోని ఎల్లాపూర్, ఏడుమోటలపల్లి, నందగిరి గ్రామాల్లో ఆదివారం పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా, ఆయన కూతురు నందిని, నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ఓట్లు అభ్యర్థించారు. పోచమ్మ బోనాల వేడుకల్లో నందిని పాల్గొని, మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు లోక మల్లారెడ్డి, కార్యదర్శి బండి వెంకన్న, వైస్ ఎంపీపీ గంగాధర్, నాయకులు ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, మాదారపు కరుణాకర్‌రావు, ముద్దం మల్లేశం, కోరుకంటి రాజేశ్వర్‌రావు, నగావత్ తిరుపతినాయక్, నా రెడ్డి రాజిరెడ్డి, రంగు గంగాధర్‌గౌడ్, నాగుల రాజశేఖర్ గౌడ్, పలుమారు విజయ్‌యాదవ్, సందిచంద్రారెడ్డి, మోదుంపల్లి రాజు, మల్లేశం, మాల రవి, రామస్వామి, అర్చన, పద్మ, గంగవ్వ, జమున ఉన్నారు.

వినోద్‌కుమార్ విజయం కోసం..

కథలాపూర్: ప్రచారం చేస్తున్న నాయకులు

మేడిపల్లి, మే 5: కరీంనగర్ ఎంపీగా బోయనపల్లి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ ఉపాధ్యక్షుడు వోద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, రాజరత్నకర్‌రావు ఓటర్లను కోరారు. మేడిపల్లి, భీమారం, కట్లకుంట, పోరుమల్ల, కోండాపూర్, వెంకట్రావుపేట, దమ్మన్నపేట, కల్వకోట, మన్నెగూడెంలో ప్రచారం చేశారు. కారుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఇక్కడ సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, కేడీసీసీబీ డైరెక్టర్ మిట్టపెల్లి రమేశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ద్యావనపెల్లి అభిలాష్, ఆదె లక్ష్మీరాజం, ఎంపీటీసీలు మకిలిదాస్, పల్లి అర్జున్, పన్నాల లావణ్య, రాజేశ్వర్‌రెడ్డి, సుధవేని లక్ష్మి, భూ మేశ్‌గౌడ్, చెక్కపెల్లి రఘు, కోండ కిషన్, ముక్కెర గంగాధర్, దేశవేని కృష్ణ ఉన్నారు.

కథలాపూర్, మే 5 : కథలాపూర్ తోపాటు అన్ని గ్రామాల్లో కరీంనగర్ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ఆదివా రం మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ నాగం భూ మయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కారుకు ఓటేయాలని కోరారు. ఇక్కడ వైస్ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వద్దినేని నాగేశ్వర్‌రావు, శంకర్ ఉన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

మెట్‌పల్లి,మే5: మెట్‌పల్లి శ్రీవాణికేతన్ హైస్కూల్‌కు చెందిన 2003-04 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ మిత్రులందరూ ఒక్కచోట చేరారు. పరస్పరం యోగాక్షేమాలను తెలుసుకున్నారు. అలనాటి తీపి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. సామూహికంగా విందారగించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఇందులో టీచర్లు సింహాద్రి, అంజయ్య, రాజేశ్వర్, నాగేశ్వర్, శోభారాణి, పులిమామిడి ప్రవీణ్, ఆకుల ప్రవీణ్, ప్రతాప్, నిరోషా, సంతోష్, లావణ్య, అజిజ్‌ఖాన్, పద్మ, జ్యోతి ఉన్నారు.

మెట్‌పల్లి: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

25 ఏండ్ల తర్వాత ఒక్కచోటికి..

మేడిపల్లి, మే 5: కొండాపూర్ పద్మశాలీ కల్యాణ మండపంలో ఆదివారం స్థానిక స్కూల్‌కు చెందిన 1998-99 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంపేరిట ఒక్కచోట చేరారు. అలనాటి మధుర స్మృతులను పంచుకున్నారు. ఆటపాటలతో సందడి చేశారు. సామూహికంగా విందారగించారు. అప్పటి హెడ్మాస్టర్ కుందారపు లక్ష్మీనారాయణ, టీచర్లు రాజన్న, ప్రభాకర్, విద్యాసాగర్‌రావు, నర్సయ్య, వీరేశం, శ్రీనివాస్, మానుపాటి బన్నాలను పూలమాల, శాలువలతో సన్మానించారు.

సమ్మేళనంలో కొండాపూర్ జడ్పీ స్కూల్ పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

హత్యకేసులో నిందితుల అరెస్ట్

సారంగాపూర్, మే 5: మండలంలోని లచ్చనాయక్ తండా పంచాయతీ పరిధిలోని కొత్తపల్లికి చెందిన ఆకుల మౌనిక హత్య కేసులో నిందితులు ఆకుల రాజిరెడ్డి, ఆకుల గంగవ్వను ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల రూరల్ సీఐ ఆరీఫ్ అలీఖాన్ పేర్కొన్నారు. మృతురాలి తండ్రి తోట రాజం ఫిర్యాదు మేరకు మర్డర్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రాజిరెడ్డి తన కొడలు మౌనిక వేరే వాళ్లతో సన్నిహితంగా మాట్లాడుతూ తమ పరువు తీస్తున్నదనే విషయాన్ని మనసులో పెట్టుకుని రాజిరెడ్డి, భార్య గంగవ్వ, న్యూజిలాండ్‌లో ఉన్న మృతురాలి భర్త తిరుపతి పథకం ప్రకారం హత్యకు కుట్రపన్నారు. ఈ నెల 1న తెల్లవారు జామున ఇంట్లో నిద్రిస్తున్న కొడలు మౌనిక మెడపై కత్తితో నరకడంతో అక్కడిక్కడే మృతి చెందింది. హత్య చేసిన అనంతరం నిందితులు పరారయ్యారు. ఆదివారం మండలంలోని రేచపల్లి, లక్ష్మీదేవిపల్లి ఎక్స్‌రోడ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా నిందితులు పట్టుబడ్డారు. హత్యకు ఉపయోగించిన కత్తి, బైక్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని కోర్టులో రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు.

వైకుంఠ రథం వితరణ

కొడిమ్యాల, మే 5: మండలంలోని పూడూర్ గ్రామానికి చెందిన మిట్టపెల్లి అరవింద్ ఆదివారం వైకుంఠరథాన్ని వితరణ చేశాడు. బీటెక్ పూర్తిచేసిన అరవింద్ అంత్యక్రియల కోసం గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వైకుంఠరథాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బండ లింగగారెడ్డి, చింతపంటి ఐలయ్య, కడారి మల్లేశం, అనుమండ్ల అజయ్‌రెడ్డి ,మధు ఉన్నారు.

రామయ్యపల్లిలో చోరీ

ధర్మపురి,మే 5: మండలంలోని రామయ్యపల్లిలో శనివారం అర్ధరాత్రి ఊరడి లావణ్య ఇంట్లో చోరీ జరిగింది. పోలీసులు, బాధితురాలి వివరాల ప్రకారం.. లావణ్య ఇంటికి తాళం వేసి ఇంటి ముందు తన ఇద్దరు పిల్లలతో కలిసి నిద్రించింది. అర్ధరాత్రి దొంగలు తాళం పగులగొట్టి లోనికి చొరబడి 5 తులాల బంగారు, 45 తులాల వెండి ఆభరణాలు, రూ.10వేల నగదు ఎత్తుకెళ్లారు. వేకువజామున నిద్రలేచిన లావణ్య ఇంటి తలుపులు తెరిచి ఉండడతో కంగారుగా లోనికి వెళ్లి చూసింది. బీరువా తెరిచి చూడగా ఆభరణాలు కనిపించలేదు. చుట్టుపక్కల వారు అందించిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని డాగ్ స్క్వాడ్ సాయంతో పరిసరాలను పరిశీలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఉదయ్‌కుమార్ తెలిపారు.

బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఊరూరా ముమ్మర ప్రచారం
- ఇంటింటికీ వెళ్లి ఓట్ల అభ్యర్థన

సారంగాపూర్: మంగెళలో ప్రచారంచేస్తున్న రాంచందర్‌రావు, నాయకులు

సారంగాపూర్, మే 5: బీర్‌పూర్ మండలంలోని మంగెళలో కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు ఆధ్వర్యంలో నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా స్థానిక నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు మండలంలోని వివిధ గ్రామాల్లో ముమ్మర ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొల్ముల రమణ, వైస్ఎంపీపీ సొల్లు సురేందర్, పార్టీ అధ్యక్షులు నారపాక రమేశ్, గుర్రాల రాజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శీలం రమేశ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, రామకిష్టు గంగాధర్, యూత్ అధ్యక్షులు గాజర్ల రాంచంద్రండ్, మధుకుమార్, మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నల్లమైపాల్ రెడ్డి, నేతలు చుంచు నరేందర్,చిక్రం మారుతి, వెంకటేష్, శంకర్, రాజేశం, సుశిన్, మల్లేష్, భీమ్‌రావు, ఆడెపు రవి ఉన్నారు.

కారు జోరు..ప్రచార హోరు

మెట్‌పల్లి,మే 5: నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ విజయం కోసం ఆ పార్టీ శ్రేణుల ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది. ఇంటింటికెళ్లి బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజ య్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు ఆదేశాలతో మెట్‌పల్లిలో మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు పార్టీ శ్రేణులతో విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్‌కు, బీజే పీకి ఓటేసి మరో సారి మోసపోవద్దని ప్రజలను కోరుతున్నారు. ప్రచారంలో కౌన్సిలర్లు ఒజ్జెల బుచ్చిరెడ్డి, ఎనగందుల వనజ, గంగాధర్ ఉన్నారు.

రాయికల్, మే 5: రాయికల్‌లో బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా జగిత్యాల నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి లోక బాపురెడ్డి ఆదివారం ఇంటింటా ప్రచారం చేశారు. కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, హుస్సేన్, లతికా మహేశ్‌గౌడ్, లింగంగౌడ్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ బాబా, సోహెల్, తేజ, యూత్ అధ్యక్షుడు మోర రామ్మూర్తి, నాయకులు చంద్రతేజ, వేణుప్రసాద్ తదితరులు ఉన్నారు.

మెట్‌పల్లి:17వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ వనజ